KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com



Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 206 | శనివారం 28 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# 'కలలో కూడా ఆ కుట్రలు సాగనివ్వం'..

## ఆర్ఎస్ఎస్ నేతకు రాహుల్ గాంధీ స్ట్రాంగ్ కౌంటర్



ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర బయటపడిందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ముసుగు తొలగిపోయిందని చెప్పారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి దేశంలో మనుస్మృతిని అమలుచేసి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కలలో కూడా ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలను సాగనివ్వమని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా, రాజ్యాంగ పీఠిక నుంచి 'సోషలిస్ట్, సెక్యులర్' పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని ఓ కార్యక్రమంలో ప్రసంగించిన దత్తాత్రేయ.. అత్యవసర పరిస్థితి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశికలో చేర్చిన సోషలిస్ట్, లౌకిక పదాలు అలాగే ఉండాలా వద్దా అని పరిశీలించాలని వాదించారు.

2 లో

# బిల్లులు లేకుంటే నా ఇల్లు అమ్మైనా సహాయం అందిస్తాం :



ఇల్లు కట్టుకుంటే ప్రభుత్వం బిల్లులు వస్తాయా,రావా అనే అనుమానం వద్దని, నా ఇల్లు అమ్మి అయిన మీకు బిల్లులు చెల్లిస్తానని క్రీడల, యువజన, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం టౌన్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన ప్రతి ఒక్కరూ ఇల్లు కట్టుకోవాలని, ప్రస్తుతం మక్తల్ 300 ఇల్లులు మంజూరయ్యాయని,వాటిని పూర్తిచేసే మళ్లీ ఇంకా 300 ఇల్లులు మంజూరు చేయడానికి కలెక్టర్ తో సంభాషించానని అన్నారు.

2 లో



2 లో

# ఫోన్ ట్యాపింగ్‌పై రోజుకొకరి విచారణ..

**• ఇదేమన్న డైలీ సీరియలా**

- దుబ్బాక ఉప ఎన్నికల నుంచే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభం -నా ఫోన్‌నే మొదట ట్యాప్ చేశారు
- ఆధారాలున్న వాళ్లను పక్కనపెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారు
- ఇందిరమ్మ పేరుతో పథకాలు మార్చడం దౌర్భాగ్యం-అన్నపూర్ణ క్యాంటీన్లు పేరు మారుస్తారా?- : ఎంపీ రఘునందన్
- బీసీ ఉద్యమం పేరుతో బీసీలను మోసం చేస్తారా? పదవులివ్వకుండా ఉద్యమం ఏంటి?-కవితపై ప్రశ్నలు

## తలతిక్క పనులు చేశారు కాబట్టే బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారు



2 లో


- నా ఫోన్ కూడా ట్యాప్ చేశారు
- కాళేశ్వరం పై విచారణకు సిద్ధం - అన్ని పత్రాలు సమర్పిస్తాం
- తెలంగాణకు బీజేపీ మొండి చేయి చూపుతోంది - జాతీయ హోదా ఎక్కడ?
- రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేలా కాంగ్రెస్ పాలన కొనసాగుతోంది - మంత్రి జూపల్లి

## మార్పు అంటే ఇదేనా



2 లో

అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరును ఇందిరా క్యాంటిన్‌గా మార్చాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తప్పు పట్టారు. ఈ పేరు మార్పు హిందూ విశ్వాసాలకు అవమానమని అన్నారు. హైదరాబాద్‌లో 5 రూపాయలకే మీల్స్ పథకం అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరును ఇందిరా క్యాంటిన్ గా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నారు.



- మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలు నిర్లక్ష్యానికి నిదర్శనం
- ఎస్డీఎస్ఓ నివేదికల్ని పక్కన పెట్టిన రేవంత్ సర్కార్ - ప్రజల ప్రాణాలతో చెలగాటం
- మొద్దునిద్రలో సీఎం- వరుసగా ప్రాజెక్టులకు డేంజర్ బెల్స్ మోగుతున్నాయి
- కాళేశ్వరం పై కక్షసాధింపు.. బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు
- తాగునీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి - రాజకీయ కక్షలు మానుకోవాలి

**- ఎక్స్‌లో కేటీఆర్ తీవ్ర విమర్శలు**

# సీఎం రేవంత్‌ను చరిత్ర ఎప్పటికీ క్షమించదు..

పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెళ్లదీస్తున్న ఈ సీఎం మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్ ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కన పెట్టడం క్షమించరాని నేరం.. అని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్లు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా సీఎం మొద్దు నిద్ర వీడకపోవడం మరో దుర్మార్గమని విమర్శించారు.

2 లో

## పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా గోస పెడుతున్న రేవంత్ సర్కార్ - కేటీఆర్ ఫైర్

ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణ రావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు.

మిస్ వరల్డ్ అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.

2 లో

# కేసీఆర్, కేటీఆర్ జైలుకు వెళ్లాల్సిందే

## - బిజెపి ఎంపి కొండా



2 లో

ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు వారికి కచ్చితంగా శిక్ష పడాలని, వారిద్దరూ జైలుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి . ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా శుక్రవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు ఆయన హాజరయ్యారు.

ఈ కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.



2 లో

# మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు..

- ఆటో కార్మికుల ఆత్మహత్యలపై హరీశ్ రావు ఆగ్రహం
- 142 ఆటో కార్మికుల ఆత్మహత్యలకు కారణం ఈ ప్రభుత్వం
- ఎన్నికల హామీలు మరిచి కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్
- ఆత్మహత్యల కుటుంబాలకు రూ.10 లక్షల సాయం ఇవ్వాలి
- ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుంది-హరీశ్ రావు

కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. అవన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు.

## నేటి మాట

**వినడానికి కటువుగా ఉన్నా.. మీ గురించి వాస్తవాలు చెప్పే వారి సలహాలు తీసుకోండి...**



- మోక్షగుండం విశ్వేశ్వరయ్య



2 లో

## గోదావరి నదిపై ప్రాజెక్ట్ కడితే బనకచర్ల వివాదం ఉండేది కాదు

- జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.300 కోట్లు - 10,000 ఎకరాలకు సాగు అవకాశం
- పనులు ఆలస్యం అయితే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటాం కాళేశ్వరం కడితే కూలిపోయింది
- రైతుభరోసా కింద రూ.9,000 కోట్లు మంజూరు - 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# కాలేజ్ క్యాంపస్‌లోనే లా స్టూడెంట్‌పై గ్యాంగ్ రేప్



2 లో

కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరువకముందే తాజాగా వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో అదే తరహా ఘటన మరొకటి జరిగింది. లా చదువుతోన్న ఓ విద్యార్థినిపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై రోజుకొకరి విచారణ..

## ఇదేమన్న డైలీ సీరియలా: ఎంపీ రఘునందన్

దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్‌పై విమర్శలు

కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.

మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటు..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల ముందు ఏడాదికి వారికి రూ.12 వేలు భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. కానీ, ఇప్పుడెవరూ ఆటో కార్మికుల గురించి ఒక్క మాటైనా మాట్లాడడం లేదని అన్నారు. ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు కట్టలేక ఆర్థికంగా వారు కుదేలవుతున్నా.. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని చురకలంటించారు. ఆటో కార్మికులు కుటుంబ పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డి కి అలువాటుగా మారిపోయిందని సెటైర్లు వేశారు.

అసెంబ్లీ సాక్షిగా ఆటో కార్మికుల పక్షాన ప్రశ్నించింది బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని తాము బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని.. రెండేళ్లుగా ఒక్కో కార్మికుడికి బాకీ పడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# మార్పు అంటే ఇదేనా




మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్వీట్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ మార్పుకు హామీ ఇచ్చిందని, కానీ 18 నెలల్లో అది చేసింది కేవలం పేరు మార్పు మాత్రమే.. అని విమర్శించారు. విశ్వవిద్యాలయాలు పేరు మార్చింది, ఆసుపత్రులు, నీటిపారుదల ప్రాజెక్టులు, అవార్డుల పేరు,ఫ్లైఓవర్ల పేరు, గృహ నిర్మాణ పథకం పేరు, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాల పేరు, హరితహారం కార్యక్రమం పేరు, విభాగాల పేర్లు, అధికారిక నివాసం పేరు, తెలంగాణ తల్లి మారింది అని పేర్కొన్నారు.

ఇది పాలన కాదు..

హైదరాబాద్‌లో రూ.5 భోజన పథకాన్ని దైవిక దాత అన్నపూర్ణ దేవత నుంచి ఇందిరా గాంధీగా మార్చారని, ఇది పాలన కాదు.. ఇది హిందూ విశ్వాసాలకు అవమానం.. అని బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలో పేదల ఆకలిని తీర్చేందుకు రూ.5 తో 'అన్నపూర్ణ భోజన పథకం' పేరిట స్కీమ్ తెచ్చింది. ఈ స్కీమ్‌ను ఇందిరా క్యాంటీన్‌గా పేరు మార్చుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఈ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం మాత్రమే లభించేది. కానీ ప్రస్తుతం కొత్త నిర్ణయం ప్రకారం ఉదయాన్నే టిఫిన్ కూడా అందించనున్నారు. ఇడ్లీ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లు కేవలం రూ.5కే అందించనున్నట్లు స్టాండింగ్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# కేసీఆర్ , కేటీఆర్ జైలుకు వెళ్లాల్సిందే

## - బిజెపి ఎంపి కొండా



ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు వారికి కచ్చితంగా శిక్ష పడాలని, వారిద్దరూ జైలుకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి . ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా శుక్రవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు ఆయన హాజరయ్యారు.

ఈ కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను గతంలో ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేసినందుకే తనపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. "గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయింది. దీనిపై నేను అప్పుడే ఫిర్యాదు చేశాను. ఇప్పుడు ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరగాలి" అని ఆయన అన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌లకు కఠిన శిక్ష విధించాలని విశ్వేశ్వర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని పార్లమెంటు సమావేశాల్లో కూడా ప్రస్తావించి, జాతీయ స్థాయిలో చర్చిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సమగ్రంగా నిరూపించేందుకు అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా తీసుకోవాలని ఆయన సూచించారు.

# గోదావరి నదిపై ప్రాజెక్ట్ కడితే బనకచర్ల వివాదం ఉండేది కాదు: మంత్రి ఉత్తమ్

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో పర్యటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మండలంలోని జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకానికి జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ గా నామకరణం చేశామని అన్నారు. ఈ పథకం కి మూడు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసామని.. ఈ ప్రాజెక్ట్ ద్వారా పది వేల ఎకరాలు సాగు అవుతుందని అన్నారు. గోదావరి నదిపై ప్రాజెక్టు కట్టి ఉంటే బనకచర్ల వివాదం ఉండేది కాదని అన్నారు మంత్రి ఉత్తమ్ .

ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చి జాన్ పహాడ్ పనులను పరిశీలించామని.. పనులు వేగవంతం చేయకుంటే కాంట్రాక్టర్, చీఫ్ ఇంజనీర్ల మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి ఉత్తమ్ . పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల తెలంగాణ ప్రాంతం దెబ్బతిన్నదని అన్నారు ఉత్తం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని అన్నారు.రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలు మంజూరు చేసామని అన్నారు.

లక్షలు కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం కడితే కూలిపోయిందని.. ఇరిగేషన్ మీద పదహారు కోట్ల రూపాయలు అప్పు కడుతున్నామని అన్నారు ఉత్తమ్ . హరీష్ రావు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నాడని.. హరీష్ రావు జోసబ్ గోబెల్స్ రావు గా నామకరణం చేసుకోవాలని అన్నారు మంత్రి ఉత్తమ్ .

# బిల్లులు లేకుంటే నా ఇల్లు అమ్మైనా సహాయం అందిస్తాం : మంత్రి వాకిటి శ్రీహరి

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ బూచి చూపించి రెండుసార్లు అధికారం చేపట్టిందని,కానీ అర్హత కలిగిన ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, అందుకే ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపారని అన్నారు. వచ్చిన 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగులను లబ్ధిదారులకు అందచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు.

తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే ప్రభుత్వం అని మాటలు చెప్పే ప్రభుత్వం కాదనడానికి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లుఅందజేయడమే నిదర్శనమన్నారు. ఇప్పటివరకు రైతులకు కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని, ప్రస్తుతం రైతులకు రైతు భరోసా అందించి సాగుకు సాయం అందించిన ఘనత తమదే అని ఆయన అన్నారు. లబ్ధిదారులందరూ ఇల్లు నిర్మించుకుంటే బిల్లులను విడుతల వారీగా లబ్ధిదారుల ఖాతాలకు మంజూరు చేస్తుందని, అందుకు ప్రతి ఒక్కరూ ఇళ్లనిర్మాణం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, స్థానిక ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# రాయలసీమలో పారిశ్రామిక విప్లవం

రాయలసీమ పారిశ్రామిక రూపాంతరానికి కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,622 కోట్ల వ్యయంతో బీవరేజెస్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ సంస్థకు 80 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.



ఈ బేవరేజెస్ యూనిట్‌లో కార్బొనేటెడ్ డ్రింక్స్, జ్యూస్‌లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ వంటివి ఉత్పత్తి చేయనున్నారు. ఈ పరిశ్రమ 2026 డిసెంబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది.

ఈ యూనిట్ ద్వారా 1,200 మందికి పైగా స్థానిక యువతకు ప్రత్యక్ష ఉద్యోగాలు లభించనున్నాయని మంత్రి లోకేష్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాయలసీమలో పారిశ్రామిక విప్లవానికి బీజాలు పడ్డాయని ఆయన అన్నారు.

ఇది కేవలం ఒక పరిశ్రమ స్థాపన మాత్రమే కాదని... రాయలసీమలో పెట్టుబడులకు నాంది పలికే మలుపు అని నారా లోకేష్ అన్నారు. ఈ రిలయన్స్ యూనిట్ రాయలసీమ పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ చొరవతో భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించగలమని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

# బేగంపేట్ ఎయిర్‌పోర్టు చుట్టూ ఉండే వాళ్లకు అలర్ట్..

## ఆ బిల్డింగులు కూల్చేందుకు రంగం సిద్ధం..




అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ప్రమాదంతో ఏవియేషన్ శాఖ అలర్ట్ అయ్యింది. ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించింది. అందులో భాగంగా హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్టు చుట్టూ ఉండే కాలనీలకు కొన్ని ప్రతిపాదనలతో కూడిన గెజిట్ రిలీజ్ చేసింది.

బేగంపేట్ఎయిర్ పోర్ట్ చుట్టూఉన్న మల్టీ ఫ్లోర్ బిల్డింగ్‌లు (బహుళ అంతస్తుల), చెట్లను తొలగించనున్నట్లు గెజిట్ (రాజపత్రం) విడుదల చేసింది. ఇందుకు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లో తెలియజేయాలని కోరింది.

పౌర విమాన మంత్రిత్వ శాఖ లేటెస్ట్ గా విడుదల చెసిన రాజపత్రం పై కంటోన్మెంట్ కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ నుంచి వికాస్ మంచ్ యూనియన్ నుంచి అభ్యంతరాలు పంపిస్తున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ అశంపై కాలనీ వాసులతో నేడు సమావేశం నిర్వహించారు.

బేగంపేట ఎయిర్ పోర్ట్ కు అనుసంధానంగా ఉన్న కాలనీలు, బస్తీల్లో కూడ ఈ రూల్స్ అమలు చేస్తే .. కాలనీల్లోని బహుళ అంతస్తుల భవనలు కూల్చవలసిన పరిస్థితి ఉంటుందని.. చాలా ఏళ్లుగా ఇక్కడ కాలనీలు, సొసైటీలు డెవలప్ అయ్యాయని అన్నారు. ఉన్నట్లుండి ఇప్పుడు కూల్చేస్తామంటే లక్షల మంది నష్టపోతారని అన్నారు.

ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని తెలిసే బేగంపేట్ నుంచి మార్చి శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మించారని తెలిపారు. ప్రస్తుతం బేగంపేట్ ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి, మంత్రులు, అధికారులు, సైనిక విమానాలే ఆగుతున్నాయని.. కాలనీ వాసుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుండిగల్ కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా బేగంపేట ఎయిర్ పోర్ట్ ల్యాండ్ ను ప్రభుత్వనికి కేటాయిస్తే నిరుపేదల కు ఇండ్లు కట్టించే అవకాశం దక్కుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తలతిక్క పనులు చేశారు కాబట్టే బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారు

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన బహిరంగంగా వ్యాఖ్యానిస్తూ, గత ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్‌లపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. తలతిక్క పనులే బీఆర్ఎస్‌ను తిరస్కరించేలా చేశాయి అని జూపల్లి వ్యాఖ్యానించారు. ఇలాంటివి ఆదర్శ పాలనకు దూరమైన చర్యలు. ప్రజాస్వామ్యంలో నైతిక విలువలకే అవమానం అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు సహా ఇతర కీలక అంశాల్లో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని, అందుకే కాళేశ్వరం పై విచారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కమిషన్‌కు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించబోతున్నామని అన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిపథంలోకి తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. ఎలాంటి ఎన్నికలు జరిగినా, కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుస్తుందనే నమ్మకం ఉంది అని జూపల్లి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలన ద్వారా మార్పులు తీసుకువస్తామని, పార్టీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అందరూ కలిసి కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామన్నారు.

బీజేపీపై విమర్శలు చేస్తూ, తెలంగాణకు బీజేపీ చేసినదేమీ లేదు. బీహార్, ఉత్తరప్రదేశ్‌కు అధిక నిధులు కేటాయిస్తూ, తెలంగాణకు మొండి చేయి చూపుతోంది. ఎటువంటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు అని మండిపడ్డారు. తెలంగాణ సాధనలో కాంగ్రెస్ పాత్రను గుర్తుచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నష్టం జరిగినా, తెలంగాణ బిడ్డల ప్రాణత్యాగాలను చూసి మానవీయతతో సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించారు అని జూపల్లి గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ – అవి ప్రజావ్యతిరేక పాలనలే. అవినీతి, కుటుంబ పాలన, అప్రజాస్వామిక విధానాల వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు అని ధ్వజమెత్తారు. తాజా పరిస్థితిని ప్రస్తావిస్తూ – రెవెన్యూలో తీవ్ర సమస్యలు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను అమలు చేస్తున్నారు. గత ప్రభుత్వ పథకాల్ని కొనసాగిస్తూ ప్రజలపై నిబద్ధతను చూపిస్తున్నారు అని మంత్రి వివరించారు.

# సీఎం రేవంత్‌ను చరిత్ర ఎప్పటికీ క్షమించదు..

మొదటి పేజీ తరువాయి

నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయకపోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనమని తెలిపారు. ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేక పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్ పై బురదజల్లాయని ఆరోపించారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్ష గట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదన్నారు.

# పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా గోస పెడుతున్న రేవంత్ సర్కార్.. కేటీఆర్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# కాలేజ్ క్యాంపస్‌లోనే లా స్టూడెంట్‌పై గ్యాంగ్ రేప్

## బెంగాల్‌లో ఆర్జీకర్ తరహా మరో ఘటన



కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరువకముందే తాజాగా వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో అదే తరహా ఘటన మరొకటి జరిగింది. లా చదువుతోన్న ఓ విద్యార్థినిపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాల ప్రకారం.. దక్షిణ కోల్‌కతాలోని కస్బా ప్రాంతంలో ఓ లా కాలేజీ విద్యార్థినిపై ముగ్గురు గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. 2025, జూన్ 25న రాత్రి సమయంలో ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. బాధితురాలి చదువుతోన్న కాలేజీకి చెందిన ఇద్దరు, అదే కళాశాలకు చెందిన ఓ పూర్వ విద్యార్థి ముగ్గురు కలిసి ఈ దారుణానికి ఒడిగట్టారని తెలిపారు. కాలేజీ క్యాంపస్ ఆవరణలోనే అత్యాచారానికి పాల్పడారని పోలీసులు చెప్పారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను కళాశాల మాజీ యూనిట్ ప్రెసిడెంట్ 31 ఏళ్ల మోనోజిత్ మిశ్రా, 19 ఏళ్ల జైబ్ అహ్మద్, 20 ఏళ్ల ప్రమిత్ ముఖర్జీగా పోలీసులు గుర్తించారు. జూన్ 26 సాయంత్రం కోల్‌కతాలోని తల్బాగన్ క్రాసింగ్ సమీపంలోని సిద్ధార్థ శంకర్ శిశు రాయ్ ఉద్యాన్ ఎదురుగా ఇద్దరు నిందితులు మిశ్రా, అహ్మద్‌లను అరెస్టు చేశారు.

జూన్ 27న తెల్లవారుజామున 12.30 గంటల ప్రాంతంలో మూడవ నిందితుడు ముఖర్జీని అతని నివాసంలో అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం చిత్తరంజన్ నేషనల్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రికి తరలించారు. ఫోరెన్సిక్ టీమ్ ఘటన స్థలంలో ఆధారాలు సేకరిస్తోందని తెలిపారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు మాజీ విద్యార్థి అని పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని.. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష బీజేపీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వంలో మహిళలు, యువతులు, పిల్లలకు రక్షణ కరువైపోయిందని విమర్శిస్తున్నారు.

# 'కలలో కూడా ఆ కుట్రలు సాగనివ్వం'..

మొదటి పేజీ తరువాయి



అత్యవసర పరిస్థితి విధించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగ కాపీలు పట్టుకుని తిరుగుతున్నారని కాంగ్రెస్ నేతల్ని విమర్శించారు. తాజాగా దత్తాత్రేయ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు.

# ఎత్తిపోతల పథకాల పనులపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి



చింతలపాలెం,27 జూన్ (క్రాంతి న్యూస్ ):సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న ముక్త్యాల బ్రాంచ్ ఎత్తిపోతల పథకం పనులపై నీటి పారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్‌తో కలిసి పర్యటించిన మంత్రి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలతో పాటు ఎంబీసీ కెనాల్ కాంట్రాక్టర్ పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. రైతుల భూముల స్వాధీనం లోపాలు, నష్టపరిహారం చెల్లింపుల్లో జాప్యం ఉన్నట్లు పేర్కొన్నారు. సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గట్టిగా ఆదేశించారు.

రూ. 1450 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ముక్త్యాల బ్రాంచ్ ఎత్తిపోతల పథకం ద్వారా హుజూర్ నగర్ నియోజకవర్గంలోని 53,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఇది భవిష్యత్ తరాలకు అత్యంత ఉపయోగకరమవుతుందని మంత్రి తెలిపారు. అనంతరం రూ. 37.70 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం (3,200 ఎకరాల ఆయకట్టు), రూ. 394.10 కోట్లతో నిర్మాణంలో ఉన్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం (14,100 ఎకరాల ఆయకట్టు) పనులను కూడా మంత్రి పరిశీలించారు. భూ నిర్వాసితుల విషయంలో సానుకూలంగా స్పందిస్తున్న ప్రభుత్వం, మొట్టమొదటిసారిగా ఎత్తిపోతల పథకాల్లో నష్టపరిహారం చెల్లింపును వేగవంతం చేస్తోందని అన్నారు.

పైపులైన్ వేసిన తరువాత రైతులు మళ్లీ ఆ భూముల్లో సాగు చేసుకునే వీలుంటుందని వివరించారు. హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్నాను. అభివృద్ధే నా ధ్యేయం" అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఆర్డిఓ శ్రీనివాసులు, తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సీఐ రజిత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నరాల కొండారెడ్డి, నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మోర్తల సీతారెడ్డి, దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, రౌతు అంతయ్య తదితరులు పాల్గొన్నారు.


# దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీది: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను కొనియాడారు. జూన్ 28న పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని, పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా అభివర్ణించారు. 1991లో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన ప్రధానమంత్రిగా చేపట్టిన సరళీకృత ఆర్థిక విధానాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, దేశ ప్రగతిని పరుగులు పెట్టించాయని పేర్కొన్నారు.

దేశంలో ఆర్థిక స్థిరత్వానికి, విదేశీ మారక ద్రవ్య నిల్వల పెంపునకు పీవీ ఆర్థిక ప్రణాళిక దోహదపడిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పీవీ బహుభాషా కోవిదుడు, దార్శనికుడు, మేధావిగా దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించారని, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహనీయుడని కీర్తించారు.

# సంస్థాన్ లో సంతకాల ఫోర్జరీ కలకలం



సంస్థాన్ నారాయణపురం,27 జూన్ (క్రాంతి న్యూస్ ): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ సంతకం ఫోర్జరీ, నకిలీ స్టాంపులు, గెజిటెడ్ అధికారుల సంతకం ఫోర్జరీ చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ధరణి మీసేవ సెంటర్ల ను ఆర్డీవో శేఖర్ రెడ్డి తనిఖీ చేసి పరిశీలించారు. తన సంతకం ఫోర్జరీ అయిందని పోలీసులకు వైద్యాధికారి రవీణ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో మీసేవ ధరణి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులను విచారించారు.


ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో సంతకాలు ఫోర్జరీ జరిగినట్టు తన దృష్టికి వచ్చిందని, గత రెండు సంవత్సరాలుగా జనన మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డుల ను సరిచూసుకోవాలని బాధితులు ఎవరైనా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి పరిశీలించుకోవాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా నకిలీవో ఒరిజినల్ వా అనేది సరిచూసుకోవాలన్నారు. గతంలో కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులను పరిశీలించగా 20దరఖాస్తులు నకిలీవిగా తేలాయని వెల్లడించారు. వైద్యాధికారి రవీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని ఎస్ఎస్ జగన్ తెలిపారు. ఆర్డిఓ వెంట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ఉన్నారు.

# ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ రెడ్డి




ఎల్లారెడ్డిపేట,27 జూన్ (క్రాంతి న్యూస్ ):రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ ఐ గా కే.రాహుల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్ ఐ రమాకాంత్ గంభీరావు పేట ఎస్ ఐ గా బదిలీ కాగా ట్రైనీ ఎస్ ఐ గా ఉన్న రాహుల్ రెడ్డి నీ ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ గా నియమిస్తూ జిల్లా ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎస్ ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రెడ్డి నీ పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా బాధితులే పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు.

# మాదాపూర్ సున్నం చెరువులో నీటిని వినియోగించొద్దు: హైడ్రా



హైదరాబాద్,27 జూన్ (క్రాంతి న్యూస్ ):మహానగరంలోని 6 చెరువుల పునరుజ్జీవనం కోసం కృషి చేస్తున్న హైడ్రా.. మొదటిదశలో భాగంగా మాదాపూర్‌లోని సున్నం చెరువుపై దృష్టి సారించింది. కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో నీటి నమూనాలను సేకరించి పరీక్షించింది. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రాంతంలోని భూగర్భజలాలు అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు హైడ్రా తేల్చింది. నిత్యావసరాల కోసం కూడా ఆ చెరువు నీటిని వినియోగించవద్దని సూచించింది. ఈ నీటిలో 12 రెట్లు అధికంగా సీసం ఉన్నట్లు హైడ్రా వెల్లడించింది.

# వైద్య రంగంలో భూంరెడ్డి సేవలు మరువ లేనివి : ఎమ్మెల్సీ కవిత




కరీంనగర్ ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):వైద్య రంగంలో భూంరెడ్డి సేవలు మరువ లేనివని, ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మ శ్రీ అవార్డు ప్రకటించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇటీవల మృతిచెందిన డాక్టర్ భూంరెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత శుక్రవారం పరామర్శించారు. భూంరెడ్డి నివాసానికి చేరుకున్న ఆమె భూంరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. విదేశాలకు వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ.. స్థానిక ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో హాస్పిటల్ నెలకొల్పి వైద్య సేవలు అందించారని అన్నారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మ శ్రీ అవార్డు ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మద్దతు ఇవ్వాలని కోరారు.

# మావోయిస్టుల లేఖపై స్పందించిన మంత్రి సీతక్క



ములుగు,27 జూన్ (క్రాంతి న్యూస్ ):ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్భలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు.

ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు.

ఈ జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# గిగ్ వర్కర్లకు బోర్డు ఏర్పాటుతో పాటు ది బెస్ట్ పాలసీ తీసుకొస్తాం

### : మంత్రి వివేక్ వెంకటస్వామి




హైదరాబాద్,27 జూన్ (క్రాంతి న్యూస్ ):తెలంగాణలో గిగ్ వర్కర్లకు ది బెస్ట్ పాలసీ తెస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీని దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. శుక్రవారం గిగ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో చర్చించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గిగ్ కార్మికులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని.. వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిగ్ వర్కర్ల క్షేమం కోసం అప్పట్లో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చట్టం తెచ్చిందని అదే మాదిరిగా తెలంగాణలో కూడా గిగ్ వర్కర్ల కోసం ఒక బోర్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్ తీసుకొస్తామని చెప్పారు.

యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని.. వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్నదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని.. అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారన్నారు.

గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జూలై 1కి వాయిదా




వెలగపూడి ,27 జూన్ (క్రాంతి న్యూస్ ): పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య మృతికి కారణం మాజీ సీఎం వైఎస్ జగన్ అంటూ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన బుధవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ చేయాల్సి ఉండగా శుక్రవారానికి వాయిదా వేశారు.

ఈ మేరకు శుక్రవారం మరోసారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా తదుపరి విచారణను జూలై 1కి వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి వెల్లడించారు. కాగా, ఇదే కేసులో జగన్‌తో పాటు కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు.

# ‘ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్’ భవనం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



విశాఖపట్నం,27 జూన్ (క్రాంతి న్యూస్ ): పునరుత్పాదక విద్యుత్‌తో పని చేసే ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) భవనాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. 50 శాతం విద్యుత్ ఆదా అయ్యేలా విశాఖపట్నంలో ఈసీబీసీ భవనాన్ని నిర్మించారు. ఈసీబీసీ నిబంధనలకు అనుగుణంగా రూ.14 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టారు.

# కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించిన మంత్రి మండిపల్లి




కడప,27 జూన్ (క్రాంతి న్యూస్ ):కడపలోని కాశీనాయన జ్యోతి క్షేత్రానికి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆర్టీసీ అధికారులతో చర్చించి సేవలను తిరిగి ప్రారంభించారు. గతంలో ఈ క్షేత్రానికి బస్సులను అటవీ శాఖ నిలిపివేసింది. దీంతో ప్రజలకు అసౌకర్యం కలుగుతుండటంతో మంత్రి అటవీ శాఖ అధికారులతో చర్చించారు. సమస్యకు పరిష్కారం చూపారు.

# టూరిజం కాన్క్లేవ్‌లో సీఎం చంద్రబాబు కీలక సూచన

అమరావతి,27 జూన్ (క్రాంతి న్యూస్ ):సామాన్యులకు అందుబాటులో ఉండేలా కార్వాన్ పర్యాటకం



ఉండాలని టూరిజం కాన్క్లేవ్ నిర్వాహకులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. శుక్రవారం విజయవాడలోని ఒక హెూటల్‌లో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్క్లేవ్ జరిగింది. ఈ సదస్సుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నడిచే హెూటల్ రూములతో రూపొందించిన కార్వాన్‌ను ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం కార్వాన్‌లను వారు పరిశీలించారు. పర్యాటక రంగంలో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఈ టూరిజం కాన్క్లేవ్ జరుగుతోంది. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హెూదాను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సంగతి తెలిసిందే. ఇక ఈ కాన్క్లేవ్ వేదికగా.. సీఎం చంద్రబాబు సమక్షంలో రూ.10, 039 కోట్ల విలువైన పెట్టుబడులపై రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే పర్యాటకుల కోసం విశాఖపట్నం, రాజధాని అమరావతి, ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో కొత్తగా హెూటళ్ల నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకోనున్నారు. ఈ కాన్క్లేవ్‌లో రాష్ట్ర పర్యాటక రంగంపై వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పలువురు పారిశ్రామిక వేత్తలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సైతం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానిక్, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హెూటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు.

గతంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు.

తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హెూప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హార్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు.

ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హార్సలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.

# టూరిజం సదస్సు - క్యారవాన్లను ప్రారంభించిన చంద్రబాబు




వెలగపూడి, ఆంధ్రప్రభ : ఏపీలో పర్యాటక రంగానికి సరికొత్త ఉత్తేజం ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ఏకంగా రూ.2 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రణాళికలో భాగంగా విజయవాడ లో శుక్రవారం టూరిజం కాన్క్లేవ్‌ను ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు పర్యాటక క్యారవాన్లను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

రాయితీలు, ప్రోత్సాహకాలు..

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే ఈ కాన్క్లేవ్ ముఖ్య ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టుల కు పారిశ్రామిక హెూదా కల్పించిందని, ఈ నిర్ణయం ద్వారా పర్యాటక రంగంలో పరిశ్రమలకు లభించే అన్ని రకాల ప్రోత్సాహకాలు, రాయితీలు వర్తించనున్నట్టు చెప్పారు. ఈ సదస్సు వేదికగా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) సుమారు రూ.10,039 కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకోనుంది.

మెయిన్ సిటీస్‌లో అతిపెద్ద హెూటళ్లు..

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం , అమరావతి , తిరుపతి లలో భారీ హెూటళ్ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందాలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా భారీగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# భార్యాభర్తలను కట్టేసి.. 25 తులాల బంగారం దోచుకెళ్లిన దుండగులు



హిందూపురం ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):శ్రీసత్య సాయి జిల్లా హిందూపురం మండలంలోని కిరికెరలో జరిగిన దోపిడీ ఘటన స్థానిక ప్రజల్లో భయాందోళన సృష్టించింది. నిత్యానంద రెడ్డి ఆయన భార్య ఓమను బంధించి, ఇంట్లో ఉన్న 25 తులాల బంగారం దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో జరిగింది. నిత్యానంద రెడ్డి ఆయన భార్య ఓమ ఇంట్లో ఉన్నప్పుడు అనుకోకుండా పలువురు దుండగులు వారి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ క్రమంలో వారిద్దరిని బంధించి, ఇంట్లో ఉన్న పసిడిని దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు, వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

విచారణలో..

ప్రాథమిక విచారణలో దుండగులు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన వారిగా అనుమానిస్తున్నారు. వారు హిందీలో మాట్లాడారని, ఎవరినో చంపడానికి వచ్చామని చెప్పినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన స్థానికులు మరింత భయాందోళన చెందుతున్నారు. డీఎస్పీ మహేష్, హిందూపురం సీఐ ఆంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భార్యభర్తలను ప్రశ్నించి, దోపిడీకి సంబంధించిన మరింత సమాచారం సేకరించారు. పోలీసులు, దోపిడీకి సంబంధించిన ఆధారాలను సేకరించడానికి స్థానిక సీసీ టీవీ ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు.

పోలీసుల సూచన

ఈ దోపిడీ ఘటన గ్రామంలో భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తించింది. ప్రజలు తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఈ తరహా దోపిడీలు జరగడం స్థానికుల్లో భయాన్ని కలిగిస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారు దుండగుల గుర్తింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొత్త వ్యక్తులు లేదా ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినా, ఏదైనా జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# ఎయిర్ ఇండియా ప్రమాద బాధితుల కోసం ట్రస్ట్..

## టాటా సన్స్ ఎన్ని కోట్లిస్తోందంటే..



ఇంటర్నెట్ డెస్క్,27 జూన్ (క్రాంతి న్యూస్ ): కొన్ని రోజుల కిందట జరిగిన అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావత్ దేశాన్నే షాక్ కి గురిచేసింది. లండన్ వెళుతున్న విమానంలో 240కి పైగా ప్రయాణిస్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోవటం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. పైగా టాటాలు నడుపుతున్న విమానయాన సంస్థలో ఇంత ప్రమాదం జరగటం ఉలిక్కిపడేలా చేసింది.

అయితే ప్రమాదం తర్వాత జరిగిన తొలి బోర్డు సమావేశంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ కీల నిర్ణయాల దిశగా చర్చించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మొత్తం 271 కుటుంబాలకు సంస్థగా అండగా నిలవాలని నిర్ణయించిందని వెల్లడించారు. ఇదే క్రమంలో రూ.500 కోట్లతో ప్రమాద బాధిత కుటుంబాల కోసం ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. దీనికి ముందు భారతీయ కుటుంబాల కోసం ఒకటి, విదేశీ ప్రయాణికుల కుటుంబాల కోసం మరొక ట్రస్ట్ ఏర్పాటు చేయాలని అనుకున్నారు.

ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలకు పరిహారం అందించేందుకు, ప్రభావితం అయిన వ్యక్తుల మెడికల్ ఖర్చులకు అలాగే విమానం కూలిన బీజే మెడికల్ కాలేజీ భవనం తిరిగి నిర్మించేందుకు ఉపయోగించాలని టాటా సన్స్ నిర్ణయించింది. దీని తర్వాత మిగిలిన మొత్తాన్ని సదరు కుటుంబాలకు భవిష్యత్తులో ఉపయోగించేందుకు అందుబాటులో ఉంటాయని తెలుస్తోంది.

జూన్ 12న విమానం కూలిపోయిన ఘటనలో చనిపోయిన వ్యక్తులకు రూ.కోటి చొప్పున తొలుత పరిహారం అందించనున్నట్లు టాటా గ్రూప్ ప్రకటించింది. అలాగే ప్రమాదంలో గాయపడిన వ్యక్తుల వైద్య ఖర్చులను కూడా తామే భరిస్తామని కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం ఈ ప్రమాదం ఎలా జరిగింది, ఎవరి తప్పు వల్ల జరిగిందనే విషయాలను తెలుసుకునేందుకు దర్యాప్తు బృందాలు కృషి చేస్తున్నాయి.

# న్యూయార్క్ మేయర్ రేసులో భారత సంతతి వ్యక్తి..

## ఎవరు ఈ జోహ్రాన్ మమ్దానీ..!



ఇంటర్నెట్ డెస్క్,27 జూన్ (క్రాంతి న్యూస్ ):అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్ పదవి రేసులో ఒక భారతీయ సంతతి వ్యక్తి నిలవటం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. డెమోక్రాట్ పార్టీ అభ్యర్థి జోహ్రాన్ మమ్దానీపై నేరుగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా కామెంట్ చేయటం అందరినీ ఆకట్టుకుంటోంది. వాస్తవానికి అతని తల్లి అమెరికాలో స్థిరపడిన భారతీయురాలు కాగా తండ్రి గుజరాత్ మూలాలున్న ఉగాండా ముస్లిం జాతీయుడు.

జోహ్రాన్ తండ్రి మహమూద్ మమ్దానీ ఒక ప్రొఫెసర్. పైగా ఆఫ్రికా ఖండంలో జరిగిన అరాచక పాలన, రాజకీయాలపై అనేక రచనలు చేశారు. అలాగే 'గుడ్ ముస్లిం.. బ్యాడ్ ముస్లిం' అనే పుస్తకం కూడా రాశారు. అయితే జోహ్రాన్ 1991 అక్టోబర్ 18న ఉగాండా కంపాలాలో జన్మించినప్పటికీ వారి కుటుంబం అమెరికాకు వలస వచ్చి స్థిరపడింది. ప్రస్తుతం అతను రాజకీయాల్లోకి అడుగుపెట్టిన నేపథ్యంలో గెలుపు కూడా ఖాయం అని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. అయితే జోహ్రాన్ పై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ తీవ్రంగా మండిపడుతూ అతను కమ్యూనిస్ట్ భావజాలాలు కలిగిన పిచ్చోడంటూ కామెంట్ చేశారు.

జోహ్రాన్ వినూత్న ప్రచారం..

తాము ప్రజల మద్దతు కారణంగానే 8 మిలియన్ డాలర్లు ఫండింగ్ ఎన్నికల కోసం పొందినట్లు తన వీడియోలో చెప్పాడు. దాదాపు ఆరు లక్షల ఓటర్ల ఇళ్లకు వెళ్లి క్యాంపెయిన్ చేశామని.. న్యూయార్క్ మేయర్ గా తనను ఎన్నుకుంటే నగరంలో ఆహారం నుంచి నివాసం వరకు అన్నింటినీ సరసమైన ధరలకు అందుబాటులోకి తెచ్చేందుకు పోరాడతానన్నారు. అక్కడి ప్రజలు కనీసం అవసరాలైన ఆహారం, దుస్తులు, ఆశ్రయం కోసం కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పాడు. తన కమ్యూనిటీతో పాటు ప్రతి న్యూయార్కర్ కోసం కష్టపడటానికి సిద్ధంగా ఉన్నట్లు టిక్ టాక్ వీడియోలో జోహ్రాన్ వెల్లడించారు. అలాగే ఓటింగ్ ప్రక్రియ గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

జోహ్రాన్ మాట్లాడుతుంటే పాకిస్థాన్ పీఆర్ టీమ్ సెలవు తీసుకుంటోందని కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి అన్నారు. మిత్రదేశాలతో' భారతదేశానికి శత్రువులు అవసరం లేదంటూ జోహ్రాన్ పై మండిపడ్డారు. ఇదే క్రమంలో బీజేపీ నేత కంగనా రనౌత్ కూడా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మమ్దానీ భారతీయుడి కంటే పాకిస్తానీగా మాట్లాడుతున్నారని ఆమె అన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీపై సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ అధికారుల ఆరా



గణపురం,27 జూన్ (క్రాంతి న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో పలు రేషన్ డిపోలను సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. రేషన్ డిపోలు వివరాలను తెలుసుకుని, సరుకులను పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలు సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ జై.ప్రకాష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, అధికారులు తనిఖీలు చేపట్టారు.

బియ్యం పంపిణీ పై ఆరా..

ఈ సందర్భంగా సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ జై ప్రకాష్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ..గణపురం షాప్ నెంబర్ మూడు రేషన్ డిపో తనిఖీ చేశామన్నారు. ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్న విధానం, రేషన్ బియ్యం వివరాలను నేరుగా ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నామని చెప్పారు. ప్రజలకు సక్రమంగా రేషన్ బియ్యం అందించకపోతే రేషన్ షాపులపై, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట భూపాలపల్లి జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, పలు మండలాల తహసిల్దార్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి.. మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు



ఆదిలాబాద్ ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):జీవితాలను ఛిద్రం చేసే మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవ ర్యాలీని నిర్వహించారు. కలెక్టర్ చౌరస్తా, వినాయక్ చౌక్, గాంధీ చౌక్ మీదుగా నిర్వహించిన ఈ ర్యాలీని మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషి జీవితం చాలా విలువైందని, చెడు అలవాట్లకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు పిలునిచ్చారు. ఉత్కృష్టమైన మానవ జీవితాన్ని సార్థకత చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

ముఖ్యంగా సమాజంలో మాదకద్రవ్యాల బారిన పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌తో చాలా కుటుంబాలు నడిరోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. డ్రగ్స్, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా జిల్లా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు, సిబ్బంది డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు. మారిన జీవన విధానం వల్ల మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని అధిగమించేందుకు ప్రతి రోజూ ఒక గంట తమది కాదనుకుని వ్యాయామం, యోగ, ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, తదితరులు పాల్గొన్నారు.

# కూనారం ఆర్వోబీ వద్ద విరిగిన క్లస్టర్.. రైళ్ల రాకపోకలకు అంతరాయం



కూనారం,27 జూన్ (క్రాంతి న్యూస్ ): పెద్దపల్లి జిల్లా కూనారం ఆర్వోబీ వద్ద క్లస్టర్ విరిగింది. దీంతో ఇరువైపులా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాజీపేట-బల్లార్షా మార్గంలో పలు రైళ్ల సేవలు నిలిచిపోయాయి. ఆర్వోబీ నిర్మాణంలో భాగంగా రైల్వే ట్రాక్‌పై గడ్డర్లు ఏర్పాటు చేసేందుకు నిర్మించిన ఇనుప క్లస్టర్ విరిగిపోవడంతో పనులు నిలిచిపోయాయి. క్లస్టర్ పూర్తిగా విరిగితే గడ్డర్లు రైల్వే ట్రాక్‌పై పడి పెను ప్రమాదం సంభవించేది. ప్రస్తుతం క్లస్టర్ మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయి. దీంతో కాజీపేట - బల్లార్షా మార్గంలో 15 రైళ్లు నిలిచిపోయాయి. పెద్దపల్లి, రాఘవపూర్, కొలనూరు, జమ్మికుంట, మంచిర్యాల తదితర స్టేషన్లలో రైళ్లు ఆగిపోయాయి.

# స్పెషల్ ఇన్సెంటివ్స్‌పై కీలక నిర్ణయం




హైదరాబాద్ ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):జలసౌధలో చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 20వ ప్రత్యేక సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తెలంగాణ, ఏపీ అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ భేటీలో కేఆర్ఎంబీలో ప్రస్తుతం పని చేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇన్సెంటివ్‌లకు సంబంధించిన అంశంపై ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా కేంద్ర జలశక్తి శాఖ విడుదల చేసిన మార్గదర్శకాలు, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలపై డిస్కస్ చేశారు. అనంతరం స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇవ్వరాదని.. ఉద్యోగుల నుంచి రికవరీ చేయకూడదని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# టీజీఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల



హైదరాబాద్,27 జూన్ (క్రాంతి న్యూస్ ):తెలంగాణ రాష్ట్రంలో ఈఏపీసెట్ 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఈసారి కౌన్సెలింగ్‌ను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడతలో జూన్ 29 నుంచి జులై 7 వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. జులై 6 నుంచి 10వ తేదీ వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేయనున్నారు.

రెండో విడత కౌన్సెలింగ్ జులై 25 నుంచి ప్రారంభమవుతుంది. జులై 26న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. అదే రోజు, జులై 27న వెబ్ ఆప్షన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. జులై 30వ తేదీలోపు రెండో విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను ముగిస్తారు. మూడో విడత తేదీలను అధికారులు త్వరలో వెల్లడించనున్నారు.

# వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి సర్జికల్ వార్డులో ఊడిపడిన పైకప్పు పెచ్చులు



వరంగల్ ,27 జూన్ (క్రాంతి న్యూస్ ):వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని పురుషుల సర్జికల్ వార్డులో శుక్రవారం ఉదయం పైకప్పు పెచ్చులూడి కింద పడ్డాయి. ఆ సమయంలో ఎక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆసుపత్రిలోని సర్జికల్ వార్డు భవనం పూర్తిగా దెబ్బతింది. గతంలో ఇదే వార్డులో స్నానపు గదుల్లో పెచ్చులు ఊడిపడిన ఘటనలో పలువురు రోగులు గాయపడ్డారు. ఇదే వార్డుకు అనుబంధంగా ఉన్న సర్జికల్ విభాగాధిపతి గదిలో వైద్య విద్యార్థులకు బోధన జరుగుతుండగా త్రుటిలో ప్రమాదం తప్పింది.

ప్రతి వర్షాకాలంలో సర్జికల్ వార్డు భవనంలో ఇలా వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం మరమ్మతులు చేసే విషయంలో పట్టించుకోవడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. సెంట్రల్ జైలు స్థానంలో చేపట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఎంజీఎం ఆస్పత్రిలో దెబ్బతిన్న భవనాల మరమ్మతులు చేయడం అవసరమా అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ప్రతి వర్షాకాలంలో భవనం పెచ్చులు ఊడిపోవడం, ప్రమాదాలు జరగడం, పలువురు గాయపడుతున్నారని విమర్శలొస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఆస్పత్రి మానిటరింగ్ కమిటీ సభ్యులు కాకతీయ మెడికల్ కాలేజీ, ఎంజీఎం ఆస్పత్రిలో పరిశీలన చేస్తున్న సమయంలోనే ఎంజీఎం ఆసుపత్రి సర్జికల్ వార్డులో పెచ్చులూడి పడటం చర్చనీయాంశంగా మారింది.

## కాలేయానికి కొవ్వు పడితే రాత్రి పూట

# శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయంట ..

హెల్త్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ):కాలేయం మానవ శరీరంలో అతి పెద్ద గ్రంథి. ఇది ఎన్నో విధుల్ని నిర్వహిస్తుంది. అయితే, ఈ రోజుల్లో జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పొల్యూషన్ కారణంగా చాలా మంది లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. అందులో ఎక్కువ మంది ఫ్యాటీ లివర్‌తో సఫర్ అవుతున్నారు. ఫ్యాటీ లివర్ అనేది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని సూచిస్తుంది. చాలా మందిలో ముఖ్యంగా ఫస్ట్ స్టేజీలో ఫ్యాటీ లివర్ ఎలాంటి లక్షణాల్ని చూపించదు. ఇది తరుచుగా ఇతర ఆరోగ్య సమస్యల కోసం చేసే రక్త పరీక్షల్లో బయటపడుతుంది. అయితే, ఫ్యాటీ లివర్ తీవ్రం అయినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వీటిని సకాలంలో గుర్తిస్తే పెద్ద ప్రమాదం నుంచి బయటవచ్చు. రాత్రిపూట ఫ్యాటీ లివర్ కారణంగా కనిపించే లక్షణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.



### రాత్రి పూట చెమటలు ఎక్కువ పట్టడం

ఫ్యాటీ లివర్ సమస్య ఉంటే రాత్రి పూట ఎక్కువగా చెమటలు పడతాయని నిపుణులు అంటున్నారు. కాలేయం సాధారణంగా మురికిని, టాక్సిన్లను క్లీన్ చేస్తుంది. అయితే, ఫ్యాటీ లివర్ కారణంగా ఈ నిర్విషీకరణ ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడతాయి. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు, శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సమస్య ఏర్పడుతుంది. ఈ పరిస్థితి అధిక చెమటకు కారణమవుతుంది. రాత్రి పూట ఎటువంటి కారణం లేకుండా మీకు చెమటలు పడితే నిర్లక్ష్యం చేయవద్దు.

### కుడి ఎగువ పొత్తికడుపులో అసౌకర్యం లేదా నొప్పి

ఈ పరిస్థితిని ఎపిగాస్ట్రిక్ నొప్పి అంటారు. కాలేయం ఉదరం యొక్క కుడి ఎగువ భాగంలో ఉంటుంది. ఫ్యాటీ లివర్ వల్ల కాలేయం పెద్దదిగా మారినప్పుడు లేదా వాపు వచ్చినప్పుడు నొప్పి వస్తుంది. రాత్రిపూట పడుకున్నప్పుడు లేదా విశ్రాంతి తీసుకున్నప్పుడు ఆ ప్రాంతంలో అసౌకర్యం లేదా తేలికపాటి నొప్పిని అనుభవించవచ్చు. ఈ నొప్పి అనేది స్థిరంగా ఉండవచ్చు లేదా అప్పుడప్పుడు వచ్చిపోవచ్చు. మీకు తరచుగా నొప్పి వస్తుంటే డాక్టర్‌ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం.

### అలసట, నిద్రలేమి

ఫ్యాటీ లివర్ ఉన్నవారికి తరచుగా అలసట అనేది ఒక ప్రధాన లక్షణం. ఇది పగటిపూట ఉన్నప్పటికీ, రాత్రిపూట చాలా మందికి నిద్ర సరిగ్గా పట్టకపోవడం లేదా తరచుగా మేల్కొనడం వంటి నిద్ర సమస్యలు కనిపించవచ్చు. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు, శరీరం నుంచి విష పదార్థాలను సమర్థవంతంగా తొలగించలేదు. ఈ విష పదార్థాలు రాత్రిపూట పేరుకుపోయి, నిద్రను ప్రభావితం చేయవచ్చు. దీనివల్ల రాత్రిళ్లు ప్రశాంతమైన నిద్ర కరువవుతుంది. దీంతో అలసట, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### కాళ్లు, పాదాల్లో వాపు

ఫ్యాటీ లివర్ వల్ల కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. దీంతో కాలేయ పనితీరు మందగిస్తుంది. కాలేయ పనితీరు తగ్గడం వల్ల శరీరంలో ద్రవం నిలుపుదల సంభవించవచ్చు. దీంతో కాళ్లు, పాదాల్లో వాపు కనిపిస్తుంది. ఇది సాధారణంగా పగటి పూట కనిపించవచ్చు. కానీ రాత్రిపూట, ముఖ్యంగా పడుకున్నప్పుడు లేదా ఉదయం నిద్ర లేవగానే కాళ్ళు, పాదాలలో వాపు (ఎడెమా) మరింత స్పష్టంగా కనిపించవచ్చు. ఈ లక్షణం కనపడితే వైద్యుణ్ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం.

### చర్మంపై దురద

ఫ్యాటీ లివర్ ఉన్నప్పుడు కొందరిలో, ముఖ్యంగా వ్యాధి ముదిరినప్పుడు, శరీరం అంతటా దురద కనిపించవచ్చు. ఈ దురద రాత్రిపూట తీవ్రంగా మారవచ్చు. దీంతో, నిద్రకు భంగం కలిగించవచ్చు. కాలేయం పిత్త లవణాలను సరిగ్గా ఫిల్టర్ చేయలేకపోవడం వల్ల ఇది సంభవించవచ్చు. ఎటువంటి కారణం లేకుండా చర్మంపై దురద వస్తే ఇది ఫ్యాటీ లివర్ సంకేతం కావచ్చు.

### తరచుగా మూత్ర విసర్జన

ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారికి రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జన చేయవలసి రావచ్చని కొన్ని నివేదికలు చెబుతున్నారు. లివర్ శరీరంలో వ్యర్థాల్ని తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అయితే, కొవ్వు కారణంగా కాలేయం సరిగా పనిచేయదు. దీంతో లివర్ సరిగా పనిచేయక సమస్యలు ఉంటే మూత్ర ఉత్పత్తిని పెంచి రాత్రిపూట ఎక్కువగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది.

### ముఖ్య విషయాలు

ఫ్యాటీ లివర్ మాత్రమే కాకుండా కొన్ని వ్యాధుల్లో కూడా ఈ లక్షణాలు కనిపించవచ్చు.

ఫ్యాటీ లివర్ ఉంటే చాలా వరకు లక్షణాలు కనిపించవు. అందుకే దీన్ని సైలెంట్ డిసీజ్ అంటారు. అందుకే, పైన చెప్పిన లక్షణాలను గమనించినట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించి సరైన నిర్ధారణ, చికిత్స పొందడం చాలా ముఖ్యం.

ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండటం ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడంలో సాయపడతాయి.

## రాత్రి పూట ఈ నీళ్లను తాగితే ఎన్నో లాభాలు..

# అనేక రోగాలకు చెక్ పెట్టవచ్చు..!



హెల్త్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ): పసుపును నిత్యం మనం అనేక వంటకాల్లో వాడుతుంటాం. పసుపు వల్ల వంటకాలకు చక్కని రుచి, రంగు వస్తాయి. ఆయుర్వేదంలోనూ పసుపుకు ఎంతగానో ప్రాధాన్యతను ఇచ్చారు. దీంతో అనేక ఔషధాలను కూడా తయారు చేస్తారు. పసుపు ఔషధాలకు గని అని కూడా చెబుతుంటారు. మనకు కలిగే ఎన్నో వ్యాధులను నయం చేసే శక్తి పసుపుకు ఉంటుంది. అయితే పసుపును తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అందరికీ తెలుసు, కాన్నీ దీన్ని ఎలా తీసుకోవాలో చాలా మందికి తెలియదు. రాత్రి పూట పసుపును పాలలో కలిపి తీసుకోవచ్చు. అయితే పాలు తాగలేం అనుకునేవారు గోరు వెచ్చని నీటిలోనూ పసుపును కలిపి తాగవచ్చు. పసుపును ఇలా తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అనేక రోగాలను ఇది తగ్గిస్తుందని వారు అంటున్నారు.

### నిద్ర పట్టేందుకు..


పసుపులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉండడంతోపాటు యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. దీని వల్ల రాత్రపూట నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పసుపు నీళ్లను తాగితే మన శరీరంలో సెరొటోనిన్, డోపమైన్ అనే న్యూరో ట్రాన్స్‌మిటర్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కర్‌క్యుమిన్ వల్ల మెలటోనిన్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయని తేలింది. ఇది నిద్రను నియంత్రించే హార్మోన్. కనుక రాత్రి పూట పసుపు టీని సేవిస్తుంటే మైండ్, శరీరం రిలాక్స్ అవుతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి ఉన్నవారికి పసుపు టీని దివ్యౌషధంగా చెప్పవచ్చు.

### నొప్పులకు..

పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ పదార్థంగా పనిచేస్తుంది. ఇది తీవ్రమైన వాపులు, నొప్పులను సైతం తగ్గిస్తుంది. రాత్రి పూట చాలా మందికి నొప్పులు ఉంటాయి. కొందరిలో వాపులు కూడా కనిపిస్తాయి. ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు విపరీతంగా ఉంటాయి. అలాంటి వారికి రాత్రి పూట నిద్ర కూడా సరిగ్గా ఉండదు. కనుక వారు పసుపు టీని సేవిస్తుండాలి. దీంతో నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పసుపు టీని సేవిస్తుంటే పైత్య రసం ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వు సులభంగా జీర్ణం అవుతుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు జీర్ణాశయ పొర వాపులకు గురి కావడాన్ని తగ్గిస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. రాత్రి పూట నిద్రకు ముందు పసుపు టీని సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆ వ్యవస్థను అది మెరుగు పరుస్తుంది.

### రోగ నిరోధక శక్తికి..

పసుపులో ఉండే కర్‌క్యుమిన్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రాత్రి పూట పసుపు టీని సేవిస్తుంటే శరీరం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. పాతకణాల స్థానంలో కొత్త కణాలు వస్తాయి. దీంతో రోగాల నుంచి విముక్తి లభిస్తుంది. లివర్ ఆరోగ్యానికి కూడా పసుపు ఎంతగానో మేలు చేస్తుంది. పసుపు టీని రోజూ రాత్రి పూట సేవిస్తుంటే లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి లివర్ శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా రాత్రి పూట పసుపు టీని తాగుతుండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# క్రీడలు





## ధావన్‌పై మండిపడ్డ రోహిత్ శర్మ..

# షాకింగ్ విషయం బయటపెట్టిన గబ్బర్

స్పోర్ట్స్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ): టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ .. 'ది వన్: క్రికెట్, మై లైఫ్ అండ్ మోర్' పేరిట ఆటోబయోగ్రఫీ రాశాడు. తన వ్యక్తిగత జీవితంలోని విశేషాలను కూడా ఇందులో వెల్లడించాడు. ఈ క్రమంలో ఓ షాకింగ్ విషయాన్ని గబ్బర్ బయటపెట్టాడు.



భారత్-'ఏ' జట్టు 2006లో ఆస్ట్రేలియాలో పర్యటించగా.. నాటి ఆ టీమ్‌లో ధావన్‌తో పాటు టీమిండియా ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఉన్నాడు. ఇక ఈ టూర్‌లోనే ధావన్ ఓ బ్రిటిష్ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. తనను విడిచి ఉండలేని స్థితికి చేరుకున్న గబ్బర్ ఆమెను హోటల్ గదికి కూడా తీసుకువచ్చేవాడట.

ఆమె నా కోసమే పుట్టింది..

తన చర్య.. అప్పటికి రూమ్‌మేట్ రోహిత్ శర్మకు ఎంతో విసుగు తెప్పించిందని గబ్బర్ తన పుస్తకంలో రాశాడు. స్పోర్ట్స్‌స్టార్ కథనం ప్రకారం.. "ఆమె చాలా అందంగా ఉండేది. ఒకరోజు నేను అకస్మాత్తుగా ప్రేమలో పడిపోయాను. 'ఆమె నా కోసమే పుట్టింది.. తననే నేను పెళ్లి చేసుకోబోతున్నాను' అంటూ మైకంలో తేలిపోయాను.

అప్పటికి జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో నేను హాఫ్ సెంచరీ చేశాను. పర్యటన బాగానే జరుగుతోంది. ప్రతి మ్యాచ్ ముగిసిన తర్వాత ఆమెను కలిసేందుకు వెళ్లేవాడిని. తనను నా హోటల్ రూమ్‌కు తీసుకువచ్చేవాడిని.

నువ్వు అసలు నన్ను నిద్రపోనిస్తావా?

అప్పుడు రోహిత్ శర్మ నాతో పాటు అదే గదిలో ఉండేవాడు. అయితే, తనకు ఇదంతా నచ్చేది కాదు. 'నువ్వు అసలు నన్ను నిద్రపోనిస్తావా?' అంటూ హిందీలో కంప్లైంట్ చేస్తూ ఉండేవాడు.

ఓరోజు సాయంత్రం నేను ఆమెతో కలిసి డిన్నర్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యా. అప్పటికే మా గురించి జట్టులో అందరికీ తెలిసిపోయింది. నేను ఆరోజు ఆమె చేయి పట్టుకుని హోటల్ లాబీ నుంచి వెళ్తుండగా.. జాతీయ జట్టులోని సెలక్టర్ ఒకరు మమ్మల్ని చూశారు.

తప్పు చేయలేదు

అయినా సరే నేను ఆమె చేతిని వీడలేదు. ఎందుకంటే.. నేను ఎటువంటి తప్పు చేయడం లేదని నాకు తెలుసు. ఆ పర్యటనలో బాగా రాణిస్తే జాతీయ జట్టులో చోటు దక్కుతుందని తెలుసు. కానీ రోజురోజుకూ నా ప్రదర్శన దిగజారిపోయింది" అని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు.

కాగా శిఖర్ ధావన్ రోహిత్ శర్మతో కలిసి చాలాకాలం టీమిండియా ఓపెనర్‌గా ఉన్నాడు. తన అంతర్జాతీయ కెరీర్‌లో 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20లు ఆడిన గబ్బర్.. టెస్టుల్లో 2315, వన్డేల్లో 6793, టీ20 మ్యాచ్‌లలో 1759 పరుగులు సాధించాడు.

ఇక శిఖర్ ధావన్ వ్యక్తిగత జీవితం విషయానికొస్తే.. ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషా ముఖర్జీ అనే డివోర్సీని పెళ్లాడిన.. అతడు కొన్నేళ్ల క్రితం ఆమెతో విడిపోయాడు. ప్రస్తుతం ఐర్లాండ్ బ్యూటీ సోఫీ షైన్‌తో లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఆయేషా- ధావన్‌లకు కుమారుడు జొరావర్ ఉన్నాడు.

## మహిళల సింగిల్స్ మారింది



స్పోర్ట్స్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ): మహిళల సింగిల్స్ ఎంతో మారిందని, అందుకు తగినట్లుగా తన ఆటను మార్చుకుంటున్నానని భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వ్యాఖ్యానించింది. "మహిళల సింగిల్స్ పూర్తిగా మారిపోయింది. ఇంతకుముందు ఎటాక్, ఫాస్ట్ ర్యాలీలతో సాగేది. ఇప్పుడు సుదీర్ఘ ర్యాలీలతో రక్షణాత్మక ఆటగా మారింది. దీనిపై ఇప్పుడు మేం దృష్టిసారించాం. ముఖ్యంగా ర్యాలీని ఎక్కువసేపు పొడిగించడానికి ఎక్కువ సహనం అవసరం. అందుకోసమే శ్రమిస్తున్నాం. ఆటలో మార్పు వస్తున్నప్పుడు మనం కూడా మార్పులు చేసుకోవాలి. ఒక అథ్లెట్‌గా నా ఆటను మార్చుకుంటూ వస్తున్నా. మార్చుకోవడానికి సమయం పట్టొచ్చు. కానీ ఎప్పటికప్పుడు మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం" అని సింధు చెప్పింది. "ఇంతకుముందు నేను ఎటాక్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ప్రతి అథ్లెట్ డిఫెన్స్ బాగుంటుంది. 30-40 స్ట్రోక్‌ల పాటు ర్యాలీని కొనసాగించడానికి ఎంత ఓర్పు అవసరమో చూస్తున్నాం. నేను ఫిట్‌నెస్, సహనశక్తిని పరీక్షించుకుంటూ ఉండాలి. ఎందుకంటే నేను కోర్టులో చాలా ఎక్కువ సమయం ఉండాల్సిన అవసరముంది" అని ఆమె వ్యాఖ్యానించింది.

## ఏడాదికి రూ. 2000 కోట్లు, ప్రైవేట్ జెట్.. ఇంకా..!




స్పోర్ట్స్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ):పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో .. సౌదీ అరేబియాకు చెందిన ఫుట్‌బాల్ క్లబ్ అల్-నాస్ర్‌తో తెగదింపులు చేసుకున్నాడన్న వార్తలకు తెరపడింది. అల్-నాస్ర్ క్లబ్ తరపున మరో రెండేళ్ల పాటు ఆడేందుకు రొనాల్డో ఒప్పందం కుదుర్చుకున్నాడు.

ఈ విషయాన్ని అల్-నాస్ర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. క్రిస్టియానో రొనాల్డో 2027 వరకు అల్-నాస్ర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో కొనసాగనున్నాడు అని ఎక్స్‌లో రాసుకొచ్చింది. మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్ నుంచి బయటకు వచ్చిన రొనాల్డో.. 2022 డిసెంబర్‌లో అల్-నాస్ర్ క్లబ్‌తో జతకట్టాడు.

గత రెండు సీజన్లలో సౌదీ ప్రో లీగ్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచిన రొనాల్డో, టైటిల్‌ను మాత్రం గెలుచుకోలేకపోయాడు. దీంతో ఈ పోర్చుగల్ కెప్టెన్ అల్ నాస్ర్‌కు వీడ్కోలు పలికి వేరో క్లబ్‌తో జతకట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వినిపించాయి. కానీ అల్ నాస్ర్ క్లబ్ యాజమాన్యంతో చర్చలు అనంతరం రొనాల్డో తన నిర్ణయాన్నిమార్చుకున్నట్లు తెలుస్తోంది.

అయితే సౌథీ ఫుట్‌బాల్ క్లబ్‌తో తన కాంట్రాక్ట్‌ను రెండేళ్ల పాటు పొడిగించుకున్నందుకు రోనాల్డో భారీ మొత్తాన్ని అందుకోనున్నట్లు తెలుస్తోంది.

రొనాల్డోకు కళ్లే చెదిరే ఆఫర్.

టాక్ స్పోర్ట్ రిపోర్ట్ ప్రకారం.. అల్ నాస్ర్ క్లబ్ నుంచి రోనాల్డో ఏడాదికి 178 మిలియన్ పౌండ్లు(భారత కరెన్సీలో సుమారు. రూ.2000 కోట్లు) పారితోషికంగా తీసుకోనున్నట్లు సమాచారం. అదేవిధంగా మిగితా బెన్‌ఫిట్స్ కూడా రోనాల్డోకు ఉండనున్నాయి.

సైనింగ్ బోనస్ కింద అతడికి తొలి ఏడాది 24.5 మిలియన్ పౌండ్లు(భారత కరెన్సీలో సుమారు రూ. 261 కోట్లు) అందుకోనున్నాడు.

రెండో ఏడాదికి బోనస్ నగదు 30 మిలియన్ పౌండ్లు(రూ. 405 కోట్లు)కు పెరగనుంది.

అల్ నాస్ర్ ఆసియా ఛాంపియన్స్ లీగ్ గెలిస్తే 5 మిలియన్ పౌండ్లు(రూ.53.4 కోట్లు) బోనస్ లభించనుంది.

సౌదీ ప్రో లీగ్ ఛాంపియన్‌గా అల్ నాస్ర్ గెలిస్తే రొనాల్డోకు 8 మిలియన్ పౌండ్లు(రూ. 85 కోట్లు) బోనస్ లభించనుంది.

గోల్డెన్ బూట్ గెలిస్తే రోనాల్డోకు 4 మిలియన్ పౌండ్ల(రూ. 42 కోట్లు) బోనస్ దక్కనుంది.

అల్‌నాస్ర్‌లో ఓనర్‌షిప్ నుంచి 15 శాతం(అంచనా ప్రకారం 33 మిలియన్ పౌండ్లు) రొనాల్డో ఖాతాలో చేరనుంది.

అదేవిధంగా ప్రతీ గోల్‌కు రొనాల్డోకు 80వేల ఫౌండ్లు(భారత కరెన్సీలో సుమారు 85 లక్షలు) నగదు బహుమతిగా దక్కనుంది. ఈ బోనస్ రెండో ఏడాదికి 20 శాతం పెరగనుంది.

ప్రైవేట్ జెట్ ఖర్చులు కూడా అల్-నాస్ర్ క్లబ్ భరించనుంది.

## ఏషియన్ స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్స్‌లో

## మూడు స్వర్ణాలు




స్పోర్ట్స్ న్యూస్ ,27 జూన్ ( క్రాంతి న్యూస్ ): మలేషియాలో జరిగిన రెండో ఏషియన్ స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత్ అదరగొట్టింది. మూడింటికి మూడు విభాగాల్లోనూ స్వర్ణాలు గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది. గురువారం జరిగిన ఫైనల్స్ పోటీలలో పురుషుల, మహిళల, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో భారత ఆటగాళ్లు ప్రత్యర్థులను చిత్తుచేసి పసిడి ప్రదర్శనలు నమోదుచేశారు. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్ ద్వయం అభయ్ సింగ్-వెలవన్ సెంథిల్‌కుమార్.. 2-1 (9-11, 11-5, 11-5)తో పాకిస్థాన్ జోడీ నూర్ జమన్-నాసిర్ ఇక్బాల్‌ను ఓడించింది.


తొలి సెట్ కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న భారత జోడీ.. వరుస సెట్లతో పాక్ ఆటగాళ్లను చిత్తుచేసింది. ఆ తర్వాత జరిగిన మహిళల డబుల్స్‌లో సీనియర్ ప్లేయర్ జ్యోత్స్న చిన్నప్ప.. 17 ఏండ్ల అమ్మాయి అన్హత్ సింగ్‌తో కలిసి 2-1 (8-11, 11-9, 11-10)తో అమని-జిన్ యింగ్ (మలేషియా) ద్వయాన్ని మట్టికరిపించింది. 35 నిమిషాల్లోనే ఈ పోరు ముగిసింది. ఇక చివరగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో అభయ్-అన్హత్ జంట.. 2-0 (11-9, 11-7)తో రేచల్ ఆర్నాల్డ్-అమీషెన్రాజ్ చందరన్ (మలేషియా)పై అలవోక విజయం సాధించారు. అభయ్, అన్హత్ రెండు విభాగాల్లో (పురుషుల, మహిళల డబుల్స్‌లో)నూ స్వర్ణాలు సాధించడం గమనార్హం.



# రూటు మార్చిన రామ్ పోతినేని.. యంగ్ దర్శకుడికి ఛాన్స్?

టాలీవుడ్ ట్రెండ్ మారింది. లవ్ స్టోరీస్, యాక్షన్ ఎపిసోడ్లను పక్కకు పెట్టి హారర్, మైథాలజీ, సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాల వైపుగా అడుగులేస్తోంది. హనుమాన్, విరూపాక్ష, పొలిమేర, కల్కి చిత్రాలను ఆడియన్స్ కొత్తగా ఫీలై హిట్స్ ఇవ్వడంతో వీటిపై కాన్సన్‌ట్రేషన్ చేస్తున్నారు మేకర్స్. ఇక ఇండస్ట్రీలో ఏది నడిస్తే అదే ఫాలో అవ్వాల్సిన పరిస్థితి హీరోలది. ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోతున్నారు. చిరంజీవి విశ్వంభర, ప్రభాస్.. నిఖిల్ స్వయంభు, తారక్– త్రివిక్రమ్ కథలు సోషియో ఫాంటసీ అండ్ మైథాలజీ రిలేటెడ్ ఫిల్మ్స్ చేస్తున్నారు.

మైథాలజీ మాత్రమే కాదు సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాలకు సై అంటున్నారు హీరోస్. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్టులపై ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ జోనర్‌లోకి ఎంటర్ కాబోతున్నారు రామ్ పోతినేని. మాస్ ఇమేజ్ కోసం పరుగులెత్తి యూ టర్న్ తీసుకున్న రాపో ఇప్పుడు అతీంద్రియ శక్తుల కాన్సెప్ట్ కథతో రాబోతున్నాడట. ఈ కథ ఫస్ట్ రానా నుండి చైతూ ఆపై రామ్ దగ్గరకు వచ్చినట్లు తెలుస్తోంది. కిశోర్ అనే కొత్త దర్శకుడి ఛాన్స్ ఇస్తున్నాడట రామ్. ఈ సినిమాను ఆర్కా మీడియా నిర్మిస్తుండగా రానా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకాతో బిజీగా ఉన్న ఈ ఎనర్జిటిక్ స్టార్ ఈ ఇయర్‌ఎండింగ్ నుండి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నాడని టాక్.



మొత్తానికి టాలీవుడ్ మారుతోంది. రొటీన్ మాస్ కథలను పక్కనపెట్టి విభిన్న కథలతో సినిమాలు చేసేందుకు కుర్ర హీరోలు ముందుకు వస్తున్నారు. ఇక ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి.

## సర్దార్‌తో మృణాల్ రాకకు వేళయ్యింది!

ఎంచుకున్న పాత్రలతోనే గుర్తుండిపోయే తారలలో మృణాల్ ఠాకూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇప్పుడామె సర్దార్‌తో తన ఎంట్రీకి సమయమైందని అంటోంది. ఇదంతా తన రాబోయే సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' కోసమే. ఆమె, బాలీవుడ్ కథానాయకుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తిన 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా రూపొందుతుంది. ఈ సినిమా వచ్చే నెల 25న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే కౌంట్‌డౌన్ మొదలైందని తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో మరోసారి జస్సీ పాత్రలో నవ్వులు పూయించనున్నారు అజయ్. తన భార్య కోసం స్కాట్లాండ్‌కు వెళ్లిన జస్సీ ఓ యుద్ధంలో చిక్కుకుంటాడు. ఆ తర్వాత ఏమైందనేదే ఈ సినిమా కథాంశం. ఇందులో పంజాబీ అమ్మాయిగా కనిపించనుంది మృణాల్.

## ఇంత బాగా చేస్తారనుకోలేదు..

### 'కన్నప్ప'పై మంచు మనోజ్ రివ్యూ



తన సోదరుడు, నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటుడు మంచు మనోజ్ . హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. "సినిమా చాలా బాగుంది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మనోజ్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనను భావోద్వేగానికి గురిచేశాయన్నారు. తన తండ్రి మోహన్‌బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

## వైల్డ్ అవతార్‌లో రష్మిక

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. "ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి"..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

"నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే.." అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.

ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.





Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, #####, ####, 3#####, ##### #####. Telangana State,

Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com